# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 25 ఆగస్టు 2024 పేజీలు 8


కళ్ళముందే తమ ఇళ్ళు కూలిపోతుండటం చూసి రోదిస్తున్న బాధితులు..



సూరారం కాలనీలో హైకోర్టు ఆదేశాలతో జీహెచ్ఎంసి కూల్చివేస్తున్న నిర్మాణం.



- ఏళ్ళ తరబడి ఉంటున్న తమ ఇళ్ళను కూల్చివేశారన్న బాధితులు..
- బదిలీపై వెళ్ళిన జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారి తమను మోసం చేశాడన్న బాధితులు..
- చదువురాని తమచేత మోసపూరితంగా బాండ్ పేపర్‌పై సంతకం చేయించుకున్నట్లు ఆరోపణ..
- సూరారం కాలనీ ఇం.నెం. 5-232 సలీమా పేరుతో రిజిస్ట్రేషన్ పత్రాలు, హౌస్‌టాక్స్ చెల్లింపుల రసీదు..
- రూ.40 లక్షల సెటిల్మెంట్‌కి రాలేదని..! తమపై కక్ష కట్టారని, బాధితుల ఆరోపణ..

# జీహెచ్ఎంసి కూల్చివేతలు..
# బాధితుల ఆక్రందనలు

## హైకోర్టు ఆదేశాలతో జీహెచ్ఎంసి కూల్చివేతల్లో ఉద్రిక్త వాతావరణం..
## కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో కూల్చివేతలు..

సూరారం కాలనీలో జీహెచ్ఎంసి కూల్చివేతలు.. 60 గజాల్లో ఉన్న ఇళ్ళను హైకోర్టు ఉత్తర్వులతో జీహెచ్ఎంసి అధికారులు కూల్చివేతలు చేపట్టారు.. కూల్చివేసిన నిర్మాణం ఇంటి నెంబర్ 5-232..! పిటిషనర్

-2లో



ఫిర్యాదులో పేర్కొన్న ఇంటి నెంబర్ 5-246..! హైకోర్టు తీర్పు ఇచ్చింది వాస్తవమే కానీ, రెండు ఇండ్లలో ఏ ఇంటిపై చర్యలు తీసుకోవాలి.? అసలు గజిబిజి చేసింది ఎవరు..? కార్యాలయానికి పిలిపించుకుని టౌన్‌ప్లానింగ్ అధికారి చదువురాని బాధితుల నుండి దేని కోసం సంతకం పెట్టించుకున్నారు..? బాధితులు పదే పదే మున్సిపల్ అధికారి సాయిబాబా పేరును ప్రస్తావించడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. బాధితులు సంతకం చేసిన ఆ బాండ్ పేపర్‌లో ఏముంది..? సుమారు 13 ఏళ్ళ క్రితమే బాధితుల కొనుగోలు చేశామంటున్నారు.. మరొకరు హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఖాళీచేయాలని, కూల్చివేయాలని ఆర్డర్.. మున్సిపల్ చర్యలతో బాధితుల ఆక్రందనలు, స్థానికంగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 24:

మాదాపూర్‌లో 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేత..



# "హైడ్రా"బాద్‌లో..
# 'ఎన్' కన్వెన్షన నేలమట్టం

## హైకోర్టు ఆర్డర్ తెచ్చేలోపే.. ఎన్ కన్వెన్షన్ కథ సమాప్తం..

- సినీనటుడు నాగార్జున, నల్ల ప్రీతమ్ రెడ్డితో కలిసి 2015లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం..
- మాదాపూర్ తమ్మిడి చెరువు మూడున్నర ఎకరాల కబ్జాలో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం..
- స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేశారని అక్కినేని ఆవేదన..
- ఎన్ కన్వెన్షన్ ఆక్రమిత స్థలంగా నిర్ధారణ పక్కా ఆధారాలతో శనివారం హైడ్రా కూల్చివేతలు..

"హైడ్రా" సైన్యం రథాలు..





మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 24:

హైదరాబాద్‌లో గత కొన్నిరోజులుగా అక్రమ కట్టడాలపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) స్పెషల్ ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే.. హైదరాబాద్ తుమ్మిడి చెరువులో సినీ నటుడు అక్కినేని నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను శనివారం 'హైడ్రా' అధికారులు కూల్చివేశారు.. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తుతో హైడ్రా రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టారు.. సినీ నటుడు నాగార్జున, నల్ల ప్రీతమ్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో

-3లో

# అభిప్రాయ సేకరణ..

## తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం.. 2024 రూపకల్పనపై..

- ఆర్వోఆర్, ధరణి తరువాత నూతన చట్టానికి అభిప్రాయ సేకరణ
- వీఆర్ఓ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలి...
- చిన్న చిన్న సమస్యలు తహసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలి,
- భూ సంస్కరణలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి...
- మ్యూటేషన్ చేసిన వెంటనే పాసుబుక్కులు అందజేయాలి
- పలువురి ప్రముఖుల సూచనలు, సలహాలు



-4 లో

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు..

సెయింట్ మార్టిన్ కళాశాల వద్ద విద్యార్థి సంఘాలు ధర్నా..

-5 లో



# జీహెచ్ఎంసి కూల్చివేతలు.. బాధితుల ఆక్రందనలు..




మీడియాతో బాధితులు..



- మొదటి పేజి తరువాయి

కోర్టు ఆర్డర్ పేరుతో తాము కట్టుకున్న ఇంటిని, జీహెచ్ఎంసి అధికారులు కూల్చివేసి అన్యాయం చేశారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.. కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 పరిధిలోని ఓ ఇంటిని శనివారం అధికారులు కూల్చివేశారు.. తమ స్థలాన్ని ఆక్రమించారని ఒక వ్యక్తి కోర్టుని ఆశ్రయించడంతో శనివారం జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల సహకారంతో ఓ నిర్మాణాన్ని పోల్చివేసిన సంఘటన సూరారం కాలనీలో చోటుచేసుకుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో ఇంటి నెంబర్ 5-232 ఇంటిని 2011లో ఇంటి ఓనర్ నుండి నేరుగా కొనుగోలు చేశామని, అయితే ఈ స్థలం తనదంటూ ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించడంతో కోర్టు విచారణలు చేపట్టిన అనంతరం..! సదరు ఇంటిని అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మించారంటూ కూల్చివేయాలని ఆర్డర్ జారీ చేయడంతో శనివారం జిహెచ్ఎంసి బృందం ఆ ఇంటిని కూల్చి వేశారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ తాము 2011లో ఒరిజినల్ క్వార్టర్ లబ్ధిదారుల వద్ద ఇంటిని కొనుగోలు చేశామని అన్నారు.. తమ వద్ద ఇంటికి సంబంధించిన దస్తావేజులు ఉన్నాయని, కోర్టును ఆశ్రయించిన వారు తప్పుడు దస్తావేజులతో కోర్టును మోసం చేశారని ఆరోపించారు..

## మాయ మాటలతో సంతకం చేయించుకున్నారు..

జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారి సాయిబాబా తమకు న్యాయం చేస్తానని మాయమాటలు చెప్పి తనతో బాండ్ పేపర్ మీద సంతకం చేయించుకొని దానిపై తప్పుడు రాతలు రాసి కోర్టుకు సమర్పించి మాకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. తమకు ఇల్లు అమ్మిన వ్యక్తి 1995 లో చనిపోగా సదరు వ్యక్తులు చనిపోయిన తర్వాత వారితో రిజిస్టర్ చేయించుకున్నట్టుగా తప్పుడు దస్తావేజులు కోర్టుకు సమర్పించారని మీడియాతో తెలిపారు.. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మ మీడియాతో మాట్లాడుతూ కోర్టు ఉత్తరుల ప్రకారమే తాము కూల్చివేతలు చేపడుతున్నామని, అంతకు మించి ఏమి తెలీదని తెలిపారు..ఏది ఏమైనప్పటికీ,సదరు నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలని, మున్సిపల్ అధిజారులు ఆదిలోనే అడ్డుకుని ఉంటే..! తమకు తెలిసేదని ఉన్నారు.. 60 గజాల్లో నిర్మాణానికి అనుమతులు అవసరం లేదని చెప్పడంతో నిర్మించుకున్నామని అన్నారు.. ఇప్పటికైనా తప్పుడు సమాచారం అందించిన టిపిఓ అధికారి సాయిబాబాపై తగు చర్యలు తీసుకోవాలని తమకు జరిగిన నష్ట పరిహారాన్ని జిహెచ్ఎంసి చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు..





భారీ పోలీస్ బందోబస్తుతో కూల్చివేతలు..



# "హైడ్రా"బాద్‌లో.. 'ఎన్' కన్వెన్షన్ నేలమట్టం..



మాదాపూర్ తుమ్మిడి చెరువు..





## న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం: అక్కినేని నాగార్జున..

హైకోర్టు ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌పై కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎక్స్‌లో ట్వీట్ చేశారు.. తమ ప్రతిష్టను కాపాడుకోవటం కోసం, కొన్ని వాస్తవాలను తెలియజేయడం కోసమే అంటూ తెలిపారు.. చట్టాన్ని ఉల్లంఘించేలా మేము ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలుపుట కొరకు ఈ ప్రకటనను జారీ చేస్తున్నానంటూ అక్కినేని నాగార్జున ఎక్స్ అకౌంట్ ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు.. సదరు ఎన్ కన్వెన్షన్ భూమి,పూర్తిగా పట్టా భూమి అంటూ పేర్కొన్నారు.. ఒక్క అంగుళం చెరువును కూడా తాము ఆక్రమించలేదని తెలిపారు.. పూర్తిగా ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమని పేర్కొన్నారు. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేయబడిందని తెలిపారు. కూల్చివేత తప్పుడు సమాచారంతో, చట్ట విరుద్ధంగా జరిగిందని తను ఆరోపించారు. శనివారం ఉదయం కూల్చివేతకు ముందు మాకు ఎలాంటి నోటీసు జారీ చేయలేదన, కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదని. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే, నేనే దగ్గరుండి కూల్చివేసేవాడినని నాగార్జున తెలిపారు.. హైడ్రా తాజా పరిణామాలతో, మేము చెరువును కబ్జా చేశామని, అక్రమ నిర్మాణాలు చేపట్టామని, ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశముందని..! ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలనే ఉద్దేశంతో ఎక్స్ ద్వారా తన అభిప్రాయాన్ని పంచుకుంటున్నానని అన్నారు.. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని తెలిపారు..

- మొదటి పేజి తరువాయి

ఎన్-3 ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎన్ కన్వెన్షన్‌ను 2015లో నిర్మించారని మొత్తం 10 ఎకరాల్లో ఎన్ కన్వెన్షన్ ఉండగా..! ఇందులో 01-12 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని..! 2-00 ఎకరాలు బఫర్ జోన్‌ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, ఇదే అంశంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయని సమాచారం.. దీంతో విచారణ నిర్వహించిన హైడ్రా అధికారులు, ఎన్ కన్వెన్షన్ నిర్మాణం తుమ్మిడి చెరువు ఆక్రమిత స్థలంగా గుర్తించారు తేల్చుకుని పక్కా ఆధారాలతో శనివారం తెల్లవారుజాము నుంచే కూల్చివేతలు ప్రారంభించారు.. అయితే హైకోర్టు నుండి ఆర్డర్ తెచ్చేసరికి ఎన్ కన్వెన్షన్ కథ సమాప్తం అయిందని.. తుమ్మిడి చెరువును హైడ్రా కాపాడిందని స్థానికుల హర్షం వ్యక్తం చేశారు..

## మహానగరం అభివృద్ధి పేరుతో.. కబ్జాకు గురైన చెరువులు..

కొద్ది రోజుల క్రితమే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అక్రమ నిర్మాణాలపై కీలక ప్రకటన చేశారు.. చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన భవనాలన్నీ కూల్చేస్తామని హెచ్చరించారు.. దీంతో మాదాపూర్‌లోని తమ్మిడి చెరువును కబ్జాచేసి మూడున్నర ఎకరాల స్థలంలో ఎన్ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు అందింది.. దీంతో శనివారం ఉదయమే ఎన్ కన్వెన్షన్ కూల్చివేతకు అధికారులు పూనుకున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో చెరువులు విస్తారంగా ఉండేవని..! కానీ సిటీ అభివృద్ధి పేరుతో నగరంలోని అనేక చెరువులు కబ్జాలకు గురయ్యాయని పేర్కొన్నారు.. ఈ క్రమంలోనే 44 ఏళ్ళలో అంటే 1979 నుంచి 2023 వరకూ నగర పరిధిలోని చెరువుల స్థితిపై నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఓ నివేదిక రూపొందించింది. శాటిలైట్ చిత్రాల ఆధారంగా 56 చెరువులకు సంబంధించిన వివరాలను హైడ్రాకు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి అందజేసింది. ప్రస్తుత విస్తీర్ణంతో కూడిన సమాచారాన్ని ఇచ్చిందని, దీని ఆధారంగా కబ్జాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తోందని, ఈ నేపథ్యంలో ఎన్‌కన్వెన్షన్‌పై చర్యలకు దిగింది..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ ఒక్కరిని వదలం: సీపీ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుతో సంబంధం ఎవరని వదలమని.. ప్రతి ఒక్కరిని విచారిస్తామని తేల్చి చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందని.. కేసులో కీలక నిందితులను ఇప్పటికే అరెస్టు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు ముందు బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేయాలనుకున్నామని, కానీ బ్లూ కార్నర్ నోటీసులతో వారిని యూఎస్ నుండి ఇండియాకి తీసుకురాలేమన్నారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసులను జారీ చేయాలని సీబీఐ డైరెక్టర్?ని కోరామని తెలిపారు.

సీబీఐ రెడ్ కార్నర్ నోటీస్ ఇష్యూ చేసిన తర్వాత నిందితులను ఇండియాకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలువురు ప్రతిపక్ష నేతలు, వ్యాపార వేత్తలు, సెలబ్రెటీల ఫోన్లు ఎస్ఐబీ అధికారులు ట్యాపింగ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ ఇష్యూపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టారు. ఈ కేసులో ప్రణీత్ రావు, భుజంగరావు, రాధాకిషన్ రావు, తిరుపతన్నలను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించిన విషయం తెలిసిందే.



# అభిప్రాయ సేకరణ..

## తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం.. 2024 రూపకల్పనపై..

- ఆర్వోఆర్, ధరణి తరువాత నూతన చట్టానికి అభిప్రాయ సేకరణ
- విఆర్ఓ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలి...
- చిన్న చిన్న సమస్యలు తహసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలి,
- భూ సంస్కరణలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి...
- మ్యూటేషన్ చేసిన వెంటనే పాసుబుక్కులు అందజేయాలి
- పలువురి ప్రముఖుల సూచనలు, సలహాలు









**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 24:** రాష్ట్రప్రభుత్వం ధరణి సమస్యల ను పరిష్కరించేందుకు గాను తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 రూపకల్పనకు అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో హర్షనియమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అభిప్రాయపడ్డారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ హక్కులరికార్డుల చట్టం 2024 ముసాయిదా పై చర్చా కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 1971 లో ఆర్ఓఆర్ చట్టం వచ్చిందని, 1989 నుండి ఇదే చట్ట ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2020 వరకు కూడా ఈ చట్ట ప్రకారం రెవెన్యూ శాఖ వ్యవహరించిందన్నారు. కోర్టులలో కూడా ఈ చట్ట నిబంధనల మేరకు కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. అక్టోబరు 2020 నుండి ధరణి పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో అప్ డేషన్ చేయడమైందని, ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే జాప్యం లేకుండా పాసుపుస్తకం అందించేవారని, కాని కొన్ని సమస్యలు ఎదుర్కోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 రూపొందించడానికి గాను రాష్ట్రమంతటా అభిప్రాయ సేకరణ జరిపించాలని ప్రభుత్వం ఆదేశించినందున, అందులో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, నల్సార్ యూనివర్సిటి ప్రొఫెసర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024బిల్లు లోని అంశాల పై సలహాలు, సూచనలు అందించాలని కోరారు. అదేవిధంగా వారి అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా కూడా తీసుకుంటున్నట్టు కలెక్టరు తెలిపారు. సేకరించిన అభిప్రాయాలను క్రోడికరించి ప్రభుత్వానికి నివేదక అందజేయడం జరుగుతుందన్నారు. సురేష్ పొద్దార్ వికారాబాద్ రిటైర్డ్ జాయింట్ కలెక్టరు తన అభిప్రాయాన్ని తెలుపుతూ గ్రామస్థాయిలో గ్రామ సభలు నిర్వహించాలని చిన్న చిన్న సమస్యలను తహసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలని, మ్యూటేషన్ చేసిన అనంతరం పాసుబుక్కులు అందజేయాలని తెలిపారు. 1971 లోని భూ సంస్కరణ చట్టాలను బేస్ చేసుకొని ప్రజలకు, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా నూతన చట్టాలను రూపొందించాలని తెలిపారు.

నల్సార్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి. మల్లికార్జున్ మాట్లాడుతూ భూ సంస్కరణలలో పట్వారీ సిస్టం చాలా పాతదిమని, చాలా ఖచ్చితమైనదని, ఈ పద్దతిలో చిన్న చిన్న పొరపాటు లు తప్ప ఇబ్బందులు ఎక్కువగా ఉండేవి కావని తెలుస్తుంది కావున నూతన చట్టాలను రూపొందించేప్పుడు గతంలో జరిగిన తప్పులను సవరిస్తూ సర్వే డిపార్టుమెంటు వాళ్ల సహాకారం తీసుకుంటు రికార్డులను తప్పులు లేకుండా సవరించి వాటి ద్వారా కొత్త చట్టాలను రూపొందించాలని అభిప్రాయపడ్డారు. రెవెన్యూ ట్రిబ్యులనల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.

రిటైర్డ్ డిప్యూటి కలెక్టరు రవీంద్రబాబు తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ గ్రామస్థాయిలలో విఆర్ఓ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని, గ్రామాలలో జరిగే చిన్న చిన్న భూ సమస్యలను విఆర్ఓలు తహసీల్దారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారన్నారు. మ్యూటేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. నల్సార్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.అశ్విన్ కుమార్ మాట్లాడుతూ చట్టాలను రూపొందించేప్పుడు స్పష్టమైన ఆదేశాలను పొందుపరచాలన్నారు . చట్టం తయారు చేసే వారికి చట్టం అమలు చేసేవారికి గ్యాప్ రాకుండా ఉండాలన్నారు. ఎవరి కోసం చట్టాలు రూపొందిస్తున్నామో వారికి ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ తగాదాలు కోర్టులలో పరిష్కారానికి చాలా కాలం పడుతుందని భూ సంస్కరణలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలన్నారు. అందులో జడ్జి, రెవెన్యూ ఉన్నతాధికారులను కమిటీలుగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలలో ఉచితంగా సలహాలు, సూచనలు అందించేందు కస్టమర్ కేర్ సర్వీసును ఏర్పాటు చేయాలని సూచించారు. వీరే కాకుండా ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొని వారి వారి సలహాలను సూచనలను కలెక్టరుకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్, ఆర్డిఓలు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు..

## సెయింట్ మార్టిన్ కళాశాల వద్ద విద్యార్థి సంఘాలు ధర్నా..






**దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 24:** సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని విద్యార్థి సంఘాల హెచ్చరించారు.. నిబంధనలకు విరుద్దంగా ఒక్కో విద్యార్థి నుండి, రూ.1 లక్ష వసూలు చేసి, ఇప్పుడు సీట్లు లేవు మీ అడ్వాన్స్ మీరు తీసుకెళ్లండి అంటూ ఫోన్‌లు చేసి చెపుతూ, విద్యార్థుల భవిష్యత్తు అందకారంలోకి నెట్టేస్తున్నారని, తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు..

ఇంజనీరింగ్ లో సీట్లు ఇస్తామని చెప్పి ఒక్కో విద్యార్థి దగ్గర లక్ష రూపాయల చొప్పున వసూలు చేసి తీరా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక సీట్లు లేవని, మీ ఫీజులు మీరు తీసుకొని వెళ్ళండి అని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కో విద్యార్థి దగ్గర లక్ష రూపాయల చొప్పున అడ్వాన్సు వసూలు చేశారని, ఇలా సుమారు 600 మంది విద్యార్థుల వద్దనుండి డబ్బులు వసూలుచేసి ఇప్పుడు సీట్లు లేవు మీ డబ్బులు మీరు తీసుకెళ్లండి అని చెప్పడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా తయారైందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయంలో స్పందించి విద్యార్థుల వద్ద నుండి అడ్వాన్సులు వసూళ్లు చేసిన కళాశాలపై చర్యలు చేపట్టి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు







## మంత్రి కోమటిరెడ్డి ఫిర్యాదు చేసిన 3 రోజుల్లోనే... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేసిన హైడ్రా

- ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా
- కబ్జాదారులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న సంస్థ
- ఇప్పటికే నగరవ్యాప్తంగా ఎన్నో అక్రమ కట్టడాల కూల్చివేత
- ఈ నెల 21న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఎన్ కన్వెన్షన్‌పై మంత్రి కోమటిరెడ్డి లేఖ
- తాజాగా నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేసిన హైడ్రా

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించడం, చెరువులను పరిరక్షించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు హైడ్రా ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. కబ్జాదారులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికే నగరవ్యాప్తంగా ఎన్నో అక్రమ కట్టడాలను కూల్చివేసింది. తాజాగా హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూడా హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయితే, ఎన్ కన్వెన్షన్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫిర్యాదు చేసిన మూడు రోజుల్లోనే హైడ్రా చర్యలకు ఉపక్రమించడం గమనార్హం. ఎన్ కన్వెన్షన్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 21న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ రాశారు. కన్వెన్షన్ ఆక్రమణల వివరాలతో పాటు ఆధారాలు, శాటిలైట్ చిత్రాలను అందజేశారు. దాంతో మంత్రి లేఖపై వెంటనే విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు ఇవాళ ఉదయం ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు



## గోకుల్ చాట్,లుంబినీ పార్కు బాంబు పేలుళ్లకు 17 ఏళ్లు




స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 24: 2007 ఆగష్టు 25వ, తేదీ రాత్రి 7.45 నిమిషాల సమయంలో తొలుత లుంబిని పార్క్‌లో , ఆ తర్వాత గోకుల్ చాట్‌లో పేలుళ్లు చోటు చేసుకొన్నాయి. ఈ దుర్ఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.గోకుల్ చాట్ పేలుళ్లకు 17 ఏళ్లు భాగ్యనగరవాసులకు అదోక చీకటి రోజు. తెలుగు రాష్ట్రాల ప్రజలు మరిచిపోలేని రోజు. అదే ఆగష్టు 25, 2007. సరిగ్గా నేటికి ఆ విషాదం జరిగి 17 ఏళ్లు. సాయంత్రం వేళ ఒక్కసారిగా హైదరాబాద్ ఉలిక్కిపడింది. చల్లని సాయం సంధ్యవేళ రెండు నిమిషాల వ్యవధిలో జరిగిన పేలుళ్లతో ఒక్కసారిగా షాక్‌కు గురైంది. లుంబినీ పార్క్ లేజర్ షో వద్ద.. కోఠిలోని గోకుల్ చాట్ వద్ద రెండు బాంబులు భారీ శబ్దంతో పేలాయి. ఈ దుర్ఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ జంట పేలుళ్లలో 42 మంది అమాయక ప్రజలు మృతి చెందారు. వంద మందికి పైగా క్షతగాత్రులయ్యారు.పేలుళ్ల తర్వాత సిటీలోని రద్దీ ప్రాంతాల్లో సోదాలు చేసిన పోలీసులు?19 బాంబులను గుర్తించి పేలకుండా నిర్వీర్యం చేశారు.

## కొత్తగా ప్రారంభం కానున్న రైల్వే లైన్ పనులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఖమ్మం, ఆగస్టు 24:**
తెలంగాణలో మరో కొత్త ట్రైన్ మార్గం నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం మీదుగా బూర్గంపాడు మండలం పాండురంగాపురం వరకు కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. తాజాగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైంది. 173.61 కి.మీల మార్గం కోసం రైల్వేశాఖ నిధులు మంజూరు చేసింది. రూ.3,591.76 కోట్లు మంజూరు చేసినట్లు ఆ శాఖ ప్రకటన విడుదల చేసింది. కొత్త ట్రైన్ ట్రాక్‌లో భాగంగా సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ.3,061.91 కోట్లు, ఎలక్ట్రికల్ ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్‌కి మరో రూ.342.15 కోట్లు, ఎలక్ట్రికల్ (జనరల్)కు రూ.50.97 కోట్లు, ట్రాక్ సిగ్నల్, టెలి కమ్యూనికేషన్స్‌కు రూ.136.73 కోట్లు వెచ్చించనున్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు.ఈ ట్రైన్ మార్గాన్ని వచ్చే ఐదేళ్లలో అంటే 2029-30 కల్లా పూర్తిచేయాలని రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ట్రైన్ మార్గంలో ఒక్క లెవల్ క్రాసింగ్ కూడా లేకుండా ఈ ప్రాజెక్టును నిర్మించేలా రైల్వేశాఖ డిజైన్ రూపొందించింది. ఈ కొత్త ట్రైన్ మార్గం మె?త్తం పొడవు 200.60 కి.మీ. కాగా.. ఈ మార్గంలో ఏకంగా 301 వంతెనలను నిర్మించనున్నారు. మూడు భారీ వంతెనలు, 34 పెద్ద బ్రిడ్జిలు 264 చిన్న బ్రిడ్జిలు, 41 ఆర్వోబీలు, 76 ఆర్‌యూబీలు ఈ ట్రైన్ మార్గంలో నిర్మించనున్నారు.ఒడిషాలోని మల్కన్‌గిరి నుంచి ప్రారంభమై దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి మీదుగా పాండురంగాపురం వరకు నిర్మించ తలపెట్టిన ఈ మార్గంలో 14 రైల్వే స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్టేషన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది. భద్రాచలం వద్ద గోదావరి నదిపై భారీ బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు ఇప్పటికే డీపీఆర్ సిద్ధం చేశారు. ఇప్పటికే గోదావరిపై రోడ్డు మార్గంలో రెండు వంతెనలు ఉన్నాయి. త్వరలో రైలు రాకపోకలకు వీలుగా మరో వంతెనను నిర్మించనున్నారు. భద్రాచలం- సారపాక మధ్యలో గోదావరి నదిపై సుమారు 2 కి.మీ. మేర పొడవైన బ్రిడ్జి నిర్మించే వీలుంది.

# ఐ ప్యాక్ స్థానంలో సునీల్ కనుగోలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 24:** వైసీపీకి ఐ ప్యాక్ టీం సేవలందిస్తోందా? లేకుంటే ప్యాకప్ చెప్పేశారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర అంశం. 2014లో వైసిపి ప్రతిపక్షానికి పరిమితం అయింది.67 స్థానాలతో పటిష్ట పరిస్థితుల్లోనే ఉండేది.ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని ఐ ప్యాక్ టీం సేవలను వినియోగించుకోవడం ప్రారంభించారు జగన్. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రశాంత్ కిషోర్ విశేష సేవలు అందించారు. నాటి ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచడంలో సక్సెస్ అయ్యారు. ప్రజలను కుల మత వర్గాలుగా విభజించి జగన్ వైపు టర్న్ అయ్యేలా చేశారు.2019 ఎన్నికల్లో జగన్ విజయం సాధించడం వెనుక ప్రశాంత్ కిషోర్ పాత్ర ఉంది.అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి దూరమయ్యారు ప్రశాంత్ కిషోర్. బీహార్లో సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నారు.ఈ ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం కూటమికి సహకారం అందించారు పీకే. ఎన్నికల్లో జగన్ కు దారుణ ఓటమి తప్పదని కూడా ముందుగానే జోక్యం చెప్పారు. పరిస్థితి అలానే మారింది. జగన్ కు దారుణ పరాజయం ఎదురయింది.ప్రశాంత్ కిషోర్ వెళ్ళిపోయిన తర్వాత ఆయన సమకాలీకుడు రుషిరాజ్ సింగ్ నేతృత్వంలో ఐ ప్యాక్ టీం సేవలందించడం ప్రారంభించింది. గత ఐదేళు ్లగా వైసీపీకి రాజకీయ వ్యూహకర్త బృందంగా




పనిచేసింది. కానీ ఓటమి ఎదురైంది. దీంతో ఐప్యాక్ టీంకు జగన్ ప్యాకప్ చేసినట్లు ప్రచారం జరిగింది. ఓటమి తర్వాత ఐ ప్యాక్ టీం ఎక్కడ కనిపించడం లేదు. వారి కార్యాలయం సైతం ఖాళీ అయినట్లు తెలుస్తోంది.ఇప్పుడు పార్టీ ప్రక్షాళన పై జగన్ దృష్టి పెట్టారు. నమ్మకమైన నేతలకు కీలక పదవులు కట్టబెట్టారు. అందులో భాగంగానే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు ప్రధాన కార్యదర్శి పదవులు అప్పగించారు. వారి ద్వారా పార్టీని నడపాలని ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఐ ప్యాక్ టీం ఉందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. అయితే ఐప్యాక్ టీమ్ ను వదిలించుకున్నారని.. కొత్త టీం ను ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారని ప్రచారం సాగుతోంది.జగన్ మదిలో సునీల్ కొనుగోలు ఉన్నారని ప్రారంభమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి సునీల్ కొనుగోలు సేవలు అందిస్తున్నారు. ఈయన సైతం ప్రశాంత్ కిషోర్ కు సమకాలీకుడు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు. అధికారంలోకి తీసుకు రాగలిగారు. తెలంగాణలో సైతం మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడంలో వ్యూహకర్త సునీల్ కొనుగోలు పాత్ర ఉంది. ఇప్పుడు ఆయనకు భారీగా ఆఫర్ చేసి.. వ్యూహకర్తగా తేవాలని జగన్ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా సేవలు అందిస్తున్న సునీల్ కొనుగోలు అందుకు అంగీకరిస్తారా? లేదా? చూడాలి.

# చంద్రబాబు నాల్గో బెస్ట్ సీఎం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ న్యూఢిల్లీ, ఆగస్టు 24:**
దేశంలోనే ఏపీ సీఎం చంద్రబాబు సీనియర్ మోస్ట్ లీడర్. ప్రధాని మోడీ కంటే ముందుగానే రాజకీయాల్లోకి వచ్చారు. 1978లోనే తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన అనతి కాలంలోనే ఆ పార్టీని హస్తగతం చేసుకోగలిగారు. 1995లో తొలిసారిగా సీఎం అయ్యారు. ఇప్పటివరకు ఈ రాష్ట్రానికి నాలుగు సార్లు సీఎం గా పదవీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఆయనకు వచ్చింది. సుదీర్ఘకాలం ప్రతిపక్ష నేత పాత్ర కూడా పోషించారు. అపారమైన అనుభవం ఆయన సొంతం. రాజకీయంగా చాణుక్యుడు అన్న పేరు ఉంది. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా ఆయనను చెప్పుకుంటారు. 2014లో రాష్ట్ర విభజనతో.. నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి సీఎం అయ్యారు. ఇప్పుడు రెండోసారి సీఎం పీఠాన్ని అధిరోహించారు.ఇప్పుడున్న చాలామంది జాతీయ నేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు కంటే జూనియర్లే. 2014లో నవ్యాంధ్రప్రదేశ్ సీఎం అయ్యారు చంద్రబాబు. అనుభవజ్ఞుడైన ఒక నేత అవసరమని భావించి ప్రజలు చంద్రబాబుకు చాన్స్ ఇచ్చారు.అయితే ప్రజల అంచనాలు అందుకు లేకపోయినా చంద్రబాబు 2019 ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్నారు. ఎన్నికల్లో మళ్లీ గెలిచారు.ఎన్నికల ప్రచారంలో భారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.అయితే అధికారంలోకి వచ్చి 75 రోజులు దాటుతున్నా సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రారంభించలేదు. దీంతో ప్రజల్లో ఒక రకమైన వ్యతిరేకత కనిపిస్తోంది. ఇటువంటి తరుణంలో జాతీయస్థాయిలో ఉత్తమ సీఎంలలో చంద్రబాబు నాలుగో స్థానంలో నిలవడం విశేషంమూడ్ ఆఫ్ ద నేషన్ పేరిట ఆజ్ తక్ చానల్ నిర్వహించిన సర్వేలో చంద్రబాబు జాతీయ స్థాయిలో నాలుగో ఉత్తమ ముఖ్యమంత్రిగా నిలిచారు. తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం నాలుగో స్థానంలో నిలవడం విశేషం. 33 శాతం మార్కులతో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అగ్రస్థానంలో నిలిచారు. 14 శాతం తో అరవింద కేజ్రీవాల్, 9 శాతంతో మమతా బెనర్జీ నిలిచారు. చంద్రబాబు, స్టాలిన్ సంయుక్తంగా నాలుగవ స్థానాన్ని పంచుకున్నారు. 75 రోజుల కిందటే చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతలోనే ఈ ఘనత సాధించారని టిడిపి వర్గాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి.నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న నేత.. ఐదు శాతంతో ఈ ఘనత సాధించడం ఏంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అంటే మిగతా 95% ఆయనకు మద్దతు తెలపడం లేదా అని సోషల్ మీడియాలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అసలు ఐదు శాతంతో ఉత్తమ సీఎం ఏంటి అన్న ప్రశ్నలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. దేశంలో బెస్ట్ సీఎం గా నాలుగో స్థానంలో నిలిచిన చంద్రబాబుకు ప్రజల మద్దతు ఇంతేనా అని కామెంట్స్ వినిపిస్తున్నాయి. కేవలం ఐదు శాతం ప్రజల మద్దతుతో ఎలా బెస్ట్ సీఎంగా ఎంపిక చేశారని నెటిజన్లు నిలదీసినంత పని చేస్తున్నారు. ఇందులో ప్రచార ఆర్భాటమే ఎక్కువగా ఉందని అనుమానిస్తున్నారుచంద్రబాబు బాధ్యతలు స్వీకరించి 75 రోజులు అవుతోందని.. ఈ రెండు నెలల్లోనే ఆయన నాలుగో స్థానంలో నిలవడం చిన్న విషయం కాదని టిడిపి వర్గాలు ప్రచారం చేసుకుంటున్నాయి. జాతీయస్థాయిలో ఈ సర్వే వచ్చిందని.. చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారని.. రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని.. వచ్చే ఏడాది నాటికి ఆయన దేశంలోనే ది బెస్ట్ సీఎం గా నిలుస్తారని టిడిపి వర్గాలు ప్రచారం చేసుకుంటున్నాయి. దీనికి వైసిపి కౌంటర్ అటాక్ చేస్తుండడంతో.. సోషల్ మీడియాలో రచ్చ నడుస్తోంది.

# మళ్లీ హీటెక్కిన రుణమాఫీ పాలిటిక్స్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 24:**తెలంగాణలో రుణమాఫీ అమలుపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. చాలామంది రైతులకు మాఫీ చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. సాంకేతిక కారణాల వల్ల కొందరికి మాఫీ కాలేదని.. అర్హులందరికీ మాఫీ జరుగుతుందని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రుణమాఫీ పాలిటిక్స్ హీటెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ వివాదంలోకి దేవుళ్ళను లాగుతున్నారా..? అంటే హరీష్ రావు టెంపుల్ టూర్ అందుకే అంటోంది కాంగ్రెస్.రాష్ట్ర రాజకీయాలన్నీ రుణమాఫీ కేంద్రంగానే సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రుణమాఫీ అయిందని కాంగ్రెస్, కాలేదని బీఆర్ఎస్ నేతలు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. 49వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని, డిసెంబర్ నెలలో చెప్పిన రేవంత్ సర్కార్.. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో 40వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరి ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు.. కేబినెట్‌లో నిర్ణయించిన 31వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో 26వేల కోట్లకు కుదించారని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని, 17వేల కోట్లను మాఫీ చేశామని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారని మండిపడుతున్నారు. దేవుళ్లపై ఒట్లు పెట్టి మాట తప్పారని, ప్రజలకు ఆ పాపం చుట్టుకోకుండా మాజీ మంత్రి హరీష్‌రావు ఆలయాల యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా యాదాద్రి ఆలయానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుచరులతో కలిసి హరీష్ రావు వచ్చారు. ఆలయ తూర్పు రాజగోపురం ఎదుట మాడవీధుల్లో ఓ పూజారితో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేశారు. తర్వాత ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆరోపించారు. రాష్ట్రానికి కీడు లేకుండా చేయాలని పూజలు చేశామని చెప్పారు. "స్వామి? ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు" అని వేడుకున్నాని అన్నారు. సీఎం రేవంత్ రైతులను మోసం చేయడమే కాదు.. దైవ ద్రోహానికి కూడా పాల్పడ్డాడని హరీష్ మండిపడ్డారు. పాప పరిహారం కోసం ఆలయాల యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు రుణమాఫీ జరిగే వరకు తమ పోరాటం ఆగదని హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆలయాన్ని నీటితో శుద్ధి చేసిన కాంగ్రెస్ నేతలు..యాదాద్రి ఆలయంలో బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడం వివాదంగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం మాడవీధుల్లో హరీష్ రావు.. పాప పరిహార సంకల్ప ప్రమాణం చేసిన ప్రాంతం, ఆలయ పరిసరాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేశారు. బీఆర్ఎస్ నేతలు పరిహార సంకల్పం చేసి కొండను అపవిత్రం చేశారని.. మాడ వీధుల్లో చీపుర్లు పట్టి ఊడ్చి నీటితో శుద్ధి చేశారు. యాదాద్రి కొండపై బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్పం చేయడం, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేయడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి.బీఆర్ఎస్ నేతలు యాదగిరిగుట్ట ఆలయాన్ని అపవిత్రం చేశారని, దేవుడి సన్నిధిలో రాజకీయాలు మాట్లాడి హరీష్ రావు ఆలయానికి మైల పట్టించాడని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. పదేళ్ల అధికారంలో ఉండి రైతులను పట్టించుకోని బీఆర్ఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. తెలంగాణలోనే పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో.. రాజకీయాలు చేస్తే సహించం. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు..” అని ప్రభుత్వ విప్ “బీర్ల ఐలయ్య బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు ఆలయ మాడ వీధుల్లో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడంపై ఆలయ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులతో మాడవీధుల్లో పూజలు చేయడంపై దేవస్థానం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమతి లేని ప్రదేశంలో బిఆర్ఎస్ నేతలు బయటి పూజారులతో మాడవీధుల్లో పూజలు చేశారంటూ అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు.సెక్షన్ 7 రిలీజియన్ యాక్ట్ 1988 ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఆలయ ఈవో ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరిగుట్ట పోలీసులు హరీష్ రావు తోపాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, గుర్తుతెలియని పూజారితోపాటు మరో నలుగురిపై యాదగిరిగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల ఆలయ పవిత్రతకు భంగం కలుగుతుందని ఆలయ ఈవో భాస్కరరావు చెబుతున్నారు.రుణమాఫీ వివాదంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

# ట్రెండీగా రేవంత్...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 24:** యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అందరూ పిలుస్తూంటారు. నిజానికి ఆయన తాత అయి కూడా చాలా కాలం అయింది. కానీ ఆయన వయసులో రాహుల్ గాంధీతో సమానం. ఇద్దరికీ 54 ఏళ్లే. తాను తాత అయ్యానని రేవంత్ అనుకుంటారు కానీ వయసయిపోయిందని అనుకోరు. అందుకే యువతతో కలిసి ఫుట్ బాల్ మ్యాచులూ ఆడతారు. అదే యూత్ మైండ్ సెట్‌ని తన డ్రెస్సింగ్ స్టైల్‌లోనూ చూపిస్తారు. రాజకీయ నాయకుడు అంటే వైట్ అండ్ వైట్‌లో ఉండాలని ఓ అప్రతిత రూల్ మన దేశంలో ఉంది. ఖద్దరు వస్త్రాలు ధరించి పైన అరకోటు వేసుకుంటేనే పొలిటికల్ లీడర్ లుక్ వస్తుందని.. ఆ హుందానం వస్తుందని అనుకుంటారు. ఎక్కువ మంది డిజైనర్లు కూడా ఇదే ప్రిఫర్ చేస్తూంటారు. కానీ.. రేవంత్ రెడ్డి మాత్రం.. ఈ నమ్మకాన్ని వమ్ము చేయాలని నిర్ణయించుకున్నారు. రాజకీయ నాయకుడైనా మామూలు డ్రెస్‌లలో ఉండొచ్చని.. ముఖ్యంగా ముఖ్యమంత్రి అయినా సరే మార్చేమి ఉండదని నిరూపిస్తున్నారు.ముఖ్యమంత్రి అయ్యాక రేవంత్ తన క్యాంప్ ఆఫీసులో సొంత ఇంటినే ఉపయోగించుకుంటున్నారు. ఉదయం లేదా సాయంత్రం ఎవరైనా ఇంటి దగ్గర కలవాలనుకుంటే.. ఆయన టీ షర్టుల్లోనే కనిపిస్తారు. ఇంటి దగ్గర రిలాక్సింగ్ ఆయన... తనకు ఇష్టమైన టీ షర్టులు వేసుకునే అతిథుల్ని కలుస్తారు. విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడుకూడా రేవంత్ తనకు ఇష్టమైన రీతిలో స్టైలిష్ గా ఉండే డ్రెస్ లే ధరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఆయన సూట్లు వేసుకోలేదు కానీ.. స్టైలింగ్ తప్పలేదు.ఇక అధికార సమీక్షలకు ఫార్మల్స్ లోనే వెళ్తున్నారు. ఇటీవల ఎక్కువగా వైట్ షర్ట్.. జీన్స్ ప్యాంట్ లో వెళ్తున్నారు. ఒక్కో సారి షర్టు కలర్ మారుతోంది. అంతే కానీ.. ముఖ్యమంత్రి అంటే ... వైట్ అండ్ వైట్ తో మెరిసిపోవాలని అనుకోవడం లేదు. రేవంత్ యాటిట్యూట్ సామాన్యులకు నచ్చుతోంది. ముఖ్యమంత్రి కూడా మనలో ఒకడే అన్న భావన చాలా మందిలో వస్తోంది.

## హైదరాబాద్ లో మారని హోటల్స్...



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 24:** తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు హైదరాబాద్‌లోని పలు హోటళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తాజాగా.. ఆరాంఘర్‌లోని గోల్డెన్ పేర్ప్ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆ హోటల్ లోని పరిస్థితిని చూసి ఫుడ్ సేఫ్టీ అధికారులు అవాక్కయ్యారు. ఎఫ్‌బీవో రాష్ట్ర లైసెన్స్‌కు బదులుగా.. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో ఈ హోటల్‌ను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పెస్ట్ కంట్రోల్ రికార్డ్‌లు, ఫుడ్ హ్యాండ్లర్ల మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేవని గుర్తించారు.హోటల్‌లోని కిచెన్, వంట సామాగ్రి నిల్వ చేసే గదులను అధికారులు పరిశీలించారు. ఈ హోటల్‌లో వంటగది కిటికీలు తీసి ఉంచారు. దీంతో బయట దుమ్ము అంతా వంటల్లో పడుతోంది. వంటగది అంతా ఈగలు, దోమలే కనిపించాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. రిఫ్రిజిరేటర్ లోపల పచ్చి మటన్ ముక్కలు ఉన్నాయని.. మాంసం అత్యంత అపరిశుభ్రమైన స్థితిలో ఉన్నట్లు గుర్తించినట్టు వెల్లడించారు.గడువు ముగిసిన పాల ప్యాకెట్లను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. స్టోర్ ఏరియాలో లేబుల్ లేని నెయ్యి ప్యాకెట్లు ఉన్నాయి. నాన్ వెజ్ స్టార్టర్స్‌లో సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను ఉపయోగిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ హోటల్‌లో పనిచేసే సిబ్బంది హెయిర్ క్యాప్‌లు, అప్రాన్‌లు లేకుండా పని చేస్తున్నారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆరాంఘర్ ఏరియాలోనే ఇతర హోటళ్లలోనూ అధికారులు తనిఖీలు చేశారు. వాటిల్లోనూ నిబంధనలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. కేవలం హోటళ్లే కాకుండా.. ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల క్యాంటీన్లలోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ నాసిరకం పదార్థాలు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో ఎలాంటి సమస్యలున్నా.. 91001 05795 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని వివరించారు.

## వేములవాడ రాజరాజేశ్వరుని సన్నిధిలో అపచారం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కరీంనగర్, ఆగస్టు 24:** వేములవాడ ఆలయంలో ఓ అయ్యగారి బాగోతం బయటపడింది. తప్పతాగి ప్రసాదాలు తయారు చేయటం మరిచిపోవటంతో స్వామి వారికి నివేదన ఆలస్యమైంది. ఆలస్యంగా మేల్కొన్న అయ్యగారు ఆగమేఘాల మీద స్వామివారికి నైవేద్య ప్రసాదం తయారు చేశారు. ఉడికి ఉడకని నైవేద్యంతోనే పూర్తి చేశారు. ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.కోరిన కోర్కెలు తీర్చే కోడె మొక్కుల వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అపచారం జరిగింది. తప్పతాగి ప్రసాదాలు తయారు చేసే అయ్యగారు పడుకోవడంతో స్వామి వారికి నివేదన ఆలస్యమయ్యింది. క్యూ లైన్ లో బారులు తీరిన భక్తులు ఆలయ ఉద్యోగుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రెండో రోజు ఏసీబీ రైడ్స్ కొనసాగాయి. ఓ వైపు ఆలయంలో ఏసిబి అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా మరో వైపు ఆలయ అధికారుల, పూజారుల నిర్లక్ష్యం బయటపడింది. ఆలయంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసిబి తోపాటు తూనికలు కొలతలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు.మొదటిరోజు గోదాంలో ముడిసరుకుల లెక్కలు, ప్రసాదాల తయారీ నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. తూకం వేసి తనిఖీ చేశారు. రెండో రోజు టెండర్ల రికార్డులను పరిశీలించారు.

# తండ్రికి ఒకరు... కొడుకుకు మరొకరు... ఆధిపత్య పోరులో నిలిచేదెవరు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ వరంగల్, ఆగస్టు 24:** అధికారానికి దూరమైన బీఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు కలకలం రేపుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధుల ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఒకరు ఎమ్మెల్సీ అయితే... మరొకరు ఎమ్మెల్యే. అంతేకాదు ఇద్దరిలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులైతే, ఎమ్మెల్సీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్లోజ్. మిత్రుడు కూడా. అయితే జనగామ నియోజకవర్గంలో పాగా వేయడం కోసం వీరిద్దరి మధ్య ఆధిపత్యం పోరుకు దారితీస్తుంది.జనగామ నియోజకవర్గంలో ఇద్దరు బీఆర్ఎస్ నేతల మధ్య రాజకీయ రగడ కొనసాగుతుంది. జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే మండుతుంది. వీరి ఇద్దరి మధ్య వివాదం 2023 సార్వత్రిక ఎన్నికలకు ముందు నుండి కొనసాగుతుంది. ఎమ్మెల్సీగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి జనగామ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. అందుకు పార్టీ అధిష్టానం నుండి పోచంపల్లికి సానుకూలమైన సంకేతాలు వచ్చాయి. అయితే ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్న




ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చుట్టూ అనేక వివాదాలు చుట్టుముట్టడంతో ఒకటి అధిష్టానం అభ్యర్థి మార్పుకు శ్రీకారం చుట్టింది. ఇటు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అటు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నువ్వా నేనా అని పోటీపడుతున్న సమయంలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి తెరపైకి వచ్చారు. అంతేకాదు పల్లా ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకోవడంతో ఇటు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అటు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి షాక్‌కు గురయ్యారు. 2023 ఎన్నికల్లో జనగామ నుంచి పల్లా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కడియం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉంటూ పార్టీ పరువును కాపాడుతున్నారు. 2023 ఎన్నికల ముందు నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మధ్య వార్ కొనసాగుతోంది. జనగామ నియోజకవర్గం నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాత్రం జనగామపై దృష్టి పెట్టారు. భవిష్యత్ రాజకీయాల కోసం జనగామ వేదికగా చేసుకోవడానికి పోచంపల్లి ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడప్పుడు జనగాం నియోజకవర్గంలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తిరుగు మద్దతుదారులను, అభిమానులను కాపాడుకుంటున్నారు. ఇదే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మింగుడు పడడం లేదు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తారు. ఫ్లెక్సీలో ఎమ్మెల్యే పల్లా ఫోటో కూడా ఉంటుంది. అయితే ఏర్పాటు చేసిన అర్ధరాత్రి ఫ్లెక్సిని ఉండదు. ఫ్లెక్సీని పల్లా రాజేశ్వర్ రెడ్డి లేకుండా చేశారని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వర్గీయుల ఆరోపణ. దీంతో మరోసారి ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య పోరు బయటపడింది.ఇద్దరు నేతలు టీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వానికి అత్యంత సన్నిహితులు. కెసిఆర్‌కు పల్లా రాజేశ్వర్ రెడ్డి సన్నిహితంగా ఉంటే, కేటీఆర్‌కు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మిత్రుడు, సన్నిహితుడు. కేటీఆర్ ఆశీస్సులతో పోచంపల్లి రెండు సార్లు స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైతే. కేసీఆర్ ఆశీస్సులతో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరిద్దరి మధ్య ఎప్పుడు వివాదం నెలకొన్న ఇద్దరు అధినేతలు రంగంలోకి దిగుతారు. ఫ్లెక్సీ పంచాయతీ కూడా అధినేతల వద్దకు చేరిందట. పార్టీ కష్టకాలంలో ఉంటే ఆధిపత్య పోరు ఎందుకని ఇద్దరికీ సర్దిచెప్పినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఎలక్ట్రిక్ బస్సులు...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కరీంనగర్, ఆగస్టు 24:** మన దేశంలో పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం అధికంగా ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీలో ఎలక్ట్రిక్ సీఎన్జీ వాహనాల వినియోగం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో దేశంలోని పలు రాష్ట్రాలలో పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగాలు తగ్గించి ఎలక్ట్రిక్ ,సిఎన్జి వాహనాలను వాడాలని నిర్ణయించింది కేంద్రం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగేందుకు ఎన్నో ప్రచారాలు కూడా నిర్వహించారు. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీ కూడా ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం.అయితే ప్రస్తుతం ఉన్న కాలంలో ఎక్కడ చూసినా పొల్యూషన్ ప్రాబ్లం మనం చూస్తూనే ఉన్నాం. అయితే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇటీవల కాలంలో టు అండ్ ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగిందనే చెప్పుకోవచ్చు. అయితే సామాన్య ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వాడడం కాకుండా టిఎస్ఆర్టిసి కూడా పర్యావరణ పరిరక్షించేందుకు పాలు పంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఎలక్ట్రిక్ వాహన వినియోగాలకు రూపం దాల్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాజధాని అయినటువంటి హైదరాబాదులో సిటీ అంతట ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాలు ప్రారంభించారు.కానీ ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర మంతటా అన్ని జిల్లాలలో ఆర్టీసీ లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద బస్ స్టాండ్ అయినటువంటి కరీంనగర్ జిల్లాని ఎంచుకున్నారు. అయితే మొదటగా కరీంనగర్ రీజియన్ భాగంగా 70 బస్సులను నడిపేందుకు ఆర్టీసీ




సంస్థ నిర్ణయించింది. ఈ 70 ఎలక్ట్రిక్ బస్సులన్నీ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల, జగిత్యాల్, కామారెడ్డి, మంతిని, గోదావరిఖని వైపు ప్రయాణించనున్నట్లు అధికారులు తెలిపారు.కరీంనగర్ కేంద్రంలోని డిపోలో 70 బస్సులు అన్నింటిని అధికారుల పర్యవేక్షణలో జేబీఎం కంపెనీ టెక్నీషియన్స్ ఎలాంటి సాంకేతికత లోపాలు తలెత్తకుండా ఎలక్ట్రిక్ బస్సులను ట్రయల్ రన్ డిపోలో నిర్వహిస్తున్నారు. ఈ ఎలక్ట్రిక్ బస్సు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్ల వరకు తిరుగుతాయని అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీలో నడిపించబోయే ఈ ఎలక్ట్రిక్ బస్సులు జేబీఎం కంపెనీ వారితో అనుసంధానం అయ్యి ప్రతిపాదన రూపంలో నడుపునున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఎలక్ట్రిక్ బస్సులలో ప్రయాణించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని విధాల నాణ్యతపరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు.

# యుద్ధభూమిలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును సమయం చేశారు. ఇక రెండు పర్యాయాలు సంపూర్ణ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ, ఈసారి టీడీపీ, జేడీయూ మద్దతుతో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. సంకీర్ణ ప్రభుత్వమే అయినా.. నిర్ణయాలను మాత్రం మోదీ స్వేచ్ఛగా తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన వారానికి ఆయన ఇటలీ పర్యటనకు వెళ్లారు. తర్వాత నెల రోజులకు రష్యాలో పర్యటించారు. ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తాజాగా పోలాండ్, ఉక్రెన్ పర్యటనలో ఉన్నారు. భారత ప్రధాని పోలండ్‌లో పర్యటించడం 40 ఏళ్ల తర్వాత ఇదే. ఇక ఉక్రెయిన్‌లో పర్యటించడం 30 ఏళ్ల తర్వాత ఇదే. పోలండ్‌తో వాణిజ్య ఒప్పందం జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ పోలాండ్ వెళ్లారు. ఇక ఇటీవల ఇటలీలో జరిగిన జీ7 దేశాల సదస్సుకు వెళ్లిన మోదీ.. అక్కడ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని కలిశారు. జెలెన్స్కీ మోదీని తమ దేశానికి రావాలని ఆహ్వానించారు. ఈమేరకు పోలాండ్ వెళ్లిన మోదీ.. అటునుంచి అటే ఉక్రెయిన్ వెళ్లారు. దాదాపు రెండున్నరేళ్లకుపైగా యుద్ధంతో కునారిల్లుతున్న ఉక్రెయిన్‌లో మోదీ అడుగు పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మిత్రదేశమైన రష్యా సైనిక చర్యను నిలిపివేసేలా మోదీ చేయగలరా అన్న ఆసక్తి నెలకొంది.భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7.30 గంటలకు



ఉక్రెయిన్‌లో అడుగుపెట్టారు. పోలాండ్ నుంచి ఆయన బయల్దేరిన రైలు కీవ్‌కు చేరుకుంది. రైల్వేస్టేషన్ నుంచి ఆయన వాహన కాన్వాయ్ బయల్దేరి బస చేయనున్న ప్రదేశానికి వెళ్లింది. ఆగస్టు 21న పోలెండ్ రాజధాని వార్సాలో మోదీ ఆ దేశాధ్యక్షుడు ఆండ్రెజ్ దూదా, ప్రధానమంత్రి డొనాల్డ్ టస్క్‌తో సమావేశం అయ్యారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక, రక్షణ ఒప్పందాలపై చర్చించారు. మోదీ.. పోలెండ్ పర్యటన రెండు రోజుల పాటు కొనసాగింది. గురువారం పోలాండ్ పర్యటన ముగించుకున్న మోదీ రైలు మార్గంలో ఉక్రెయిన్ బయల్దేరారు. దాదాపు 10 గంటలు ప్రయాణించి కీవ్‌కు చేరుకున్నారు. భారత్ ఏ పక్షం వహించదని.. కేవలం శాంతికి మాత్రం వారధిగా పని చేస్తుందనే సందేశం ఇచ్చేందుకు ప్రధాని ఈ పర్యటనను చేపట్టారు. ఆయన పర్యటనలోని కార్యక్రమాల వివరాలు భద్రతా కారణాలతో రహస్యంగా ఉంచారు. ఇదిలా ఉండగా కీవ్‌కు చేరుకున్న మోదీకి భారత సంతతి ప్రజలు రైల్వే స్టేషన్ వద్ద భారత పతాకాలతో స్వాగతం పలికారు. ఉక్రెయిన్‌లోని ఇస్కాన్ బృంద సభ్యులు కూడా దీనికి హాజరయ్యారు.ఉక్రెయిన్‌లో మోదీ దాదాపు 7 గంటలపాటు పర్యటించారు. ఇందులో భాగంగా మొదట ఆయన ఆదేశ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ అయ్యారు. స్థానిక ఏపీ ఫోమిన్ బొటానికల్ గార్డెన్లోని మహాత్మాగాంధీ. కాంస్య విగ్రహానికి ప్రధాని నివాళి అర్పించారు. దీనిని 2020లో గాంధీ 151వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేశారు.